# GRAND TEST SOCIAL STUDIES – X CLASS

## PAPER 1 – వనరుల అభివృద్ధి సమానత

**Time: 2:45 Hrs** **Max. Marks:50**

## *Instructions:*

*i) 15 minutes are allotted for reading the question paper in addition to 2.30 hours for writing the answers.*

*ii) All answers should be written in a separate answer booklet.*

*iii) There are four sections in the questionpaper.*

*iv) There is an internal choice in Section – IV.*

*v) Answers should be visible and legible.*

**సెక్షన్ – I**

*Note: i) Answer all the questions.*

*Ii) Each question carries* *12X½= 6M*

1. సరికాని దానిని కనుగొనండి.

తలసరి ఆదాయం మానవాభివృద్ధి ఆయుః ప్రమాణం లింగ వివక్షత

A. లింగ వివక్షత( others are used in calculating HDI)

2. ఉత్తరార్ధ గోళంలో ఉప అయన రేఖా అధిక పీడనం వల్ల ఏర్పడే ఈ శాశ్వత పవనాలు భూమధ్య రేఖ వద్ద ఉండే అల్ప పీడన ప్రాంతం వైపు పశ్చిమంగా పయనిస్తాయి ..........

A. వ్యాపార పవనాలు.

3. జీవించే హక్కును ప్రసాదించిన రాజ్యాంగ అధికరణ.......

A. ఆర్టికల్ 21

4. మొదటి జతలో గల సంభందాన్ని అనుసరించి రెండవ జతను పూరించండి.

గంగ : గంగోత్రి : : బ్రహ్మపుత్ర :?

A. చెమయుంగ్ డంగ్ .

5. సరికాని జతను గుర్తించండి

అధిక దిగుబడినిచ్చే విత్తనాలు – హరిత విప్లవం

అంత్యోదయ పథకం – 35 కేజీల ఆహార ధాన్యాలు

పంచదార పట్టీ – కర్నాటక

A. పంచదార పట్టీ – మహారాష్ట్ర

6. ఇటీవల జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం నుండి కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పడిన ప్రాంతాన్ని గుర్తించండి.



A. లడఖ్

7. "ఎ బుక్ బిఫోర్ దే పాస్ ఎవే" వీరికి సంభందించినది

గోండులు, కొండరెడ్లు, చెంచులు , కొన్ని సంచార తెగలు.

A. కొన్ని సంచార తెగలు

8. 'లూ' అనగా......

A. ఉష్ణ పవనాలు

9. క్రింది వానిలో సరికాని వాక్యమును గుర్తించండి.

తొలకరి జల్లులు మామిడి పండ్లు త్వరగా పండటానికి దోహదం చేస్తాయి

ద్వీపకల్ప పీఠభూమి మూడు వైపులా భూమితో చుట్టబడి ఉండి.

కార్బన్ డైఆక్సైడ్ కంటే మీథేన్ శక్తివంతమైన వాయువు.

A. ద్వీపకల్ప పీఠభూమి మూడు వైపులా భూమితో చుట్టబడి ఉంది.

10. MGNREGA ను విస్తరింపుము


A. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం

11. చిప్కో ఉద్యమం యొక్క ప్రధాన లక్ష్యం.......

A. చెట్లను నరికివేయడాన్ని ఆపడం

12. క్రింది గ్రాఫులో అత్యధిక స్వల్పకాలిక వలసలు ఈ వర్గం నుండి ఉన్నాయి?

చిత్రం 8.2 : 2007-08లో భారతదేశంలో కాలానుగుణ వలసదారుల నేపథ్యం




A. ఇతర వెనుకబడిన తరగతులు 40%

## SECTION – II

Note: i) Answer all the questions.

ii) Each question carries 1 mark 8X1=8 M

13. మెట్రో పాలిటన్ సిటీ అనగానేమి? ఉదాహరణ ఇమ్ము.

A. పది లక్షలు, కోటికి మధ్య జనాభా గల నగరాలు మెట్రో పాలిటన్ నగరాలు.

ఉదా: హైదరాబాద్, చెన్నై

14. బి.ఎం.ఐ అనగా నేమి?

A. బాడీ మాస్ ఇండెక్స్. వయోజనులైన స్త్రీ పురుషులలో పోషకాహార స్థాయిని శరీర బరువు సూచికతో కొలుస్తారు [బి.ఎం.ఐ = ( బరువు కిలోలలో)/(మీటర్లలో ఎత్తు వర్గం)]

15. జీవ వైవిధ్యం అనగానేమి?

A. ప్రపంచంలో లేదా ఒక నిర్దిష్ట ఆవాసంలో అత్యావశ్యకంగా పరిగణించబడే అధిక స్థాయిలో ఉండే వివిధ రకాల మొక్కలు మరియు జంతువులను జీవ వైవిధ్యం అంటారు.

16. పశ్చిమ విక్షోభాలు అనగానేమి?

A. మధ్య ధరా సముద్రం నుండి వచ్చే తుఫాను వాయుగుండాలను పశ్చిమ విక్షోభాలు అంటారు.

17. క్రింది పటాన్ని చదివి క్రింది ప్రశ్నకు జవాబు వ్రాయండి.

Q. తీస్తా నదీ జలాలను పంచుకుంటున్న రెండు దేశాలేవి?




A. భారతదేశం మరియు బంగ్లాదేశ్

18. అరబ్ వసంతం అనగానేమి?

A. పశ్చిమ ఆసియా మరియు ఉత్తర ఆఫ్రికా దేశాలైన ట్యునీషియా, ఈజిప్టులలో నియంతలను నిర్మూలించడం అరబ్ స్ప్రింగ్ అని పిలువబడింది.

19. గ్రీన్ హౌస్ ప్రభావం అనగానేమి?

A. భూమికి చేరే సౌరశక్తిని తిరిగి పూర్తిగా అంతరిక్షంలోకి వెళ్ళకుండా వాతావరణం నిరోధించడాన్ని గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ అంటారు.

20. పర్యావరణ పరిరక్షణపై రెండు నినాదాలు ఇవ్వండి.

A. పర్యావరణాన్ని కాపాడండి - మానవాళిని రక్షించండి. మంచి పర్యావరణం - మంచి భవిష్యత్తు.

## SECTION – III


Note: i) Answer all the questions.

ii) Each question carries 2 marks. 8X2=16 M

21. క్రింది పట్టిక లో సమాచారాన్ని బార్ గ్రాఫ్ లో చూపండి

భారత జనాభా : స్త్రీ పురుష నిష్పతి ( 1951-2011)

| Decade | Sex Ratio |
|---|---|
| 1951 | 946 |
| 1961 | 941 |
| 1971 | 930 |
| 1981 | 934 |
| 1991 | 929 |
| 2001 | 933 |
| 2011 | 943 |




22. పట్టణీకరణ వల్ల తలెత్తే సమస్యలను పరిష్కరించడానికి ఏదైనా రెండు చర్యలను సూచించండి.

జ. i) గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించాలి.

ii) పట్టణ ప్రాంతాల్లోని నిర్మాణాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి.

23. ప్రపంచీకరణకు సహాయపడిన నాలుగు కారణాలు చెప్పండి?

జ. 1. టెక్నాలజీ అభివృద్ధి 2. రవాణా 3. విదేశీ వాణిజ్యం యొక్క సరళీకరణ. 4. విదేశీ పెట్టుబడుల సరళీకరణ

5. రాజకీయ వాతావరణం.

24. " పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు మధ్యాహ్న బోజనం పెట్టమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది." సుప్రీంకోర్టు ఈ చర్యను ప్రశంసించుము.

A. ఇది నిజంగా ప్రశంసనీయమైనదే.

ఇది బాలలకు ఆహార భద్రతను కల్పిస్తుంది.,

ఇది పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తుంది.

ఇది నికర హాజరు రేటును పెంచడానికి సహాయపడుతుంది.

6-14 సంవత్సరాల వయస్సు గల పిల్లలు దీని వలన లబ్ది పొందుతారు.

స్థానిక ప్రాంతాల్లో మాత్రమే లభించే ఆహార ధాన్యాలు అందులో వాడతారు కనుక అన్న దాత కూడా లాభపడతాడు.

25. మీకు నచ్చిన రాంపూర్ గ్రామ ఆర్థిక వ్యవస్థ యొక్క ఏదైనా రెండు అంశాలను వ్రాయండి.

జ. బహుళ పంటలు, నీటిపారుదల సౌకర్యాలు, విద్యుత్, సహజ వనరులు, వ్యవసాయేతర కార్యకలాపాలు రవాణా మరియు పాడి పరిశ్రమ, కాలానుగుణ పంటలు వంటివి.

26. సేంద్రీయ వ్యవసాయం జీవ వైవిధ్యాన్ని ఎలా ప్రోత్సహిస్తుంది?

A. సేంద్రీయ వ్యవసాయంలో రసాయన ఎరువులు మరియు పురుగుమందులు ఉపయోగించబడవు

పర్యావరణ రీత్యా స్నేహ పూర్వక వ్యవసాయ పద్ధతులు మాత్రమే ఉపయోగించబడతాయి.

పంట మార్పిడి, కంపోస్ట్ ఉపయోగించడం మరియు స్థానిక వనరులను ఉపయోగించడం వంటి పద్ధతులు ఉపయోగించబడతాయి.

ఒకటి లేదా రెండు పంటలకు బదులుగా పొలాలలో అనేక పంటలను ఉత్పత్తి చేస్తారు.

27. హిమాచల్ ప్రదేశ్ లో పాఠశాల విప్లవం నుండి మీరు ఏమి నేర్చుకుంటారు?

జ. ప్రభుత్వం మరియు హిమాచల్ ప్రదేశ్ ప్రజలు విద్యపై ఆసక్తి చూపారు.

వారు చాలా పాఠశాలలను ప్రారంభించారు.

విద్య ఎక్కువగా ఉచితం అని వారు చూసుకున్నారు.

ప్రభుత్వ బడ్జెట్‌లో వారు విద్యకు మంచి వాటాను కేటాయించారు.

పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా వారు ప్రయత్నించారు.

చాలా మంది విద్యార్థులు తమ పాఠశాల అనుభవాన్ని ఆనందిస్తారు.


28. పటాన్ని చదివి దిగువ ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.

i) భారతదేశపు ప్రామాణిక రేఖాంశం ఏది?

A. 82 ½ ° తూర్పు రేఖాంశం

ii) ఏ రేఖాంశముల మధ్య భారతదేశం నెలకొని ఉంది?

A. 8 °4' – 37 ° 6' ఉత్తర అక్షాంశాలు.




## సెక్షన్ – IV

Note: i) Answer all the questions.

ii) Each question has internal Choice

ii) Each question carries 4 marks.

5X4=20 M

29. a) "భవిష్యత్తు గురించి దృష్టిలో ఉంచుకోకుండా నీటి వాడకం భవిష్యత్ తరాలకు భూగర్భ జలాలు కొరతకు దారితీస్తుంది. " వ్యాఖ్యానించండి.

జ. 1. నేడు భూగర్భ జలాలు ప్రజలకు ప్రధాన నీటి వనరు.

2. ఒక ప్రాంతంలో అత్యధికంగా నీటిని వెలికితీసినప్పుడు ఆ ప్రభావం దానికి అనుబంధంగా ఉన్న అనేక ప్రాంతాలపై పడుతుంది.

3. భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉండేందుకు మనం నీటి నిల్వను చేయాలి.

4. కాబట్టి వ్యక్తిగత భూ యజమానులు విచక్షణారహితంగా నీటిని తీయడానికి అనుమతించకూడదు.

5. కొన్ని పరిమితులు ఉండాలి.

6. భూమి యాజమాన్యం మరియు నీటిపై యజమాన్యానికి మధ్య సంబంధాన్ని తొలగించాలి.

7. ప్రభుత్వ ఆంక్షలు సరిగ్గా అమలు చేయాలి.

8. భూగర్భ జలాలను ఉమ్మడి వనరుగా పరిగణించాలి.

b) "దేశంలోని చాలా ప్రాంతాల్లో, అబ్బాయిలతో పోలిస్తే బాలికలకు తల్లిదండ్రులు తక్కువ ప్రాధాన్యత ఇస్తారు." భారతదేశంలో లింగ వివక్ష పై వ్యాఖ్యానించండి.

1. మనది పురుష ఆధిపత్య సమాజం.

2. స్త్రీ అక్షరాస్యత రేటు తక్కువ.

3. ఇళ్ల వెలుపల పనిచేసే మహిళల సంఖ్య తక్కువగా ఉంటుంది. '

4. సాంప్రదాయకంగా, మన సమాజంలో, మహిళలకు సామాజిక జీవితంలో తక్కువ ప్రమేయం ఉంటుంది.

ఈ కారణాల వల్ల:

1. లింగ వివక్షత ఇప్పటికీ కొనసాగుతోంది.

2. సమాజ అభివృద్ధికి ఇది అడ్డంకి.

3. బాలురు మరియు బాలికలను సమానంగా చూడాలి.

30. "ప్రగతి తో పాటూ పర్యావరణ అంశాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలి ." వివరించండి.

A. 1. అభివృద్ధిని సాధించేటప్పుడు పర్యావరణాన్ని మనం దృష్టిలో పెట్టుకోవాలి.

2. వనరులను వేగవంతమైన మార్గంలో ఉపయోగిస్తున్నప్పుడు పర్యావరణ వనరుల పనితీరు క్షీణిస్తుంది.

3. వ్యర్థాల ఉత్పత్తి పరిమితిని మించినప్పుడు, పర్యావరణానికి దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తుంది.

4. పెద్ద ప్రాజెక్టులు జీవ వైవిధ్యానికి హాని కలిగిస్తాయి.

5. ఆధునిక వ్యవసాయంలో రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వాడకం వాతావరణానికి పెద్ద నష్టానికి దారితీస్తుంది

6. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా ఉపయోగించే ఇంధనం చాలా వాయు కాలుష్యానికి కారణమవుతుంది.

7. భూగర్భ జల మట్టాలు క్షీణిస్తున్నాయి.

8. తక్కువ ఆదాయ దేశాల హక్కులు, భవిష్యత్ తరాల వారి మనుగడను కూడా మనం చూడాలి.

b) హిమాలయాల ప్రాముఖ్యతను వివరించండి.

1. హిమాలయాలు భారతదేశం యొక్క ఉత్తర భాగంలో సహజ సరిహద్దులుగా పనిచేస్తాయి.
2. తీవ్రమైన శీతాకాలంలో మధ్య ఆసియా నుండి వచ్చే చల్లని గాలుల నుండి భారతదేశాన్ని రక్షిస్తాయి.
3. వేసవి వర్షాలకు హిమాలయాలే కారణం.
4. ఋతుపవన వర్షపాతానిని హిమాలయాలు కారణం.
5. హిమాలయాలు లేకపోతే, భారతదేశం ఎడారిగా మారి ఉంటుంది.
6. అవి అనేక శాశ్వత నదులకు హిమాలయాలు జన్మస్థలం
7. ఇవి ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులను ఆకర్షిస్తారు.
8. హిమాలయ నదులు ఒండ్రుమట్టిని తెస్తాయి, దీని వలన ఉత్తర మైదానాలు ఎంతో సారవంతమైనాయి.

31. క్రింది పట్టికను పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానం వ్రాయుము

*పట్టిక 5 : 2013 లో భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు*

| దేశం | తలసరి ఆదాయం, డాలర్లలో | ఆయు: ప్రమాణం సంవత్సరాలలో | సగటున బడిలో గడిపిన సంవత్సరాలు | పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు | ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో స్థానం |
|---|---|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| భారతదేశం | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్తాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

a) హెచ్‌డిఐలో అన్ని అంశాలలో భారతదేశం కంటే ఏ దేశం ముందుంది?

జ. శ్రీలంక

బి) మానవ అభివృద్ధి సూచికను రూపొందించడంలో పరిగణించబడే అంశాలను పేర్కొనండి.

జ. తలసరి ఆదాయం. సగటు ఆయుర్దాయం. పాఠశాల విద్యలో ఉండే  సంవత్సరాలు. సగటున బడిలో గడిపిన సంవత్సరాలు


సి) అత్యల్ప తలసరి ఆదాయాన్ని కలిగి ఉన్న దేశం ఏది?

జ. నేపాల్

డి) హెచ్‌డిఐలో భారత ర్యాంక్ మెరుగుదలకు రెండు సూచనలు ఇవ్వండి.

స) ఆరోగ్య సౌకర్యాలు మెరుగుపరచాలి. నాణ్యతగల విద్యను అందించాలి.

b) గ్రాఫ్ అధ్యయనం చేసి క్రింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.



ఎ) ఏ సంవత్సరంలో, జనాభా తగ్గింది?

జ. 1921

బి) ఎన్ని సంవత్సరాలుగా, జనాభా గణన క్రమం తప్పకుండా జరిగింది?

జ. 10 సంవత్సరాలు

సి) స్వాతంత్ర్యం తరువాత భారతదేశ జనాభా ఎందుకు పెరుగుతోంది?

జ. మెరుగైన వైద్య సదుపాయాలు, కరువు ప్రభావం తగ్గడం

d) జనాభా విస్ఫోటనంతో ఏ సమస్యలు తలెత్తుతాయి,

జ. నిరుద్యోగం మరియు పర్యావరణంపై ఒత్తిడి.

32. "భారతదేశంలో వ్యవసాయం రుతుపవనాల జూదం." మీ స్వంత వాక్యాలలో కారణాలను వివరించండి.

జ. 1. భారతీయ వ్యవసాయం ఎక్కువగా వర్షాల మీద ఆధారపడి ఉంటుంది.

2. వర్షపాతం ఎక్కువగా వర్షాకాలంలోనే సంభవిస్తుంది.

3. పురాతన కాలంలో, ప్రజల జీవన విధానం కారణంగా ఇది సహజంగా ఉండేది. కాలానుగుణంగా ఋతువులు ఏర్పడటం మరియు తగినంత వర్షపాతం ఉండేది.

4. కాబట్టి, వ్యవసాయంలో ఎలాంటి అవాంతరాలు లేవు.

5. కానీ సాంకేతికత మరియు పరిశ్రమల పెరుగుదల కారణంగా వాతావరణం కలుషితమైంది మరియు భూగోళం వేడెక్కడం జరుగుతోంది.

6. ఈ అకాల వర్షాలూ మరియూ సరిపోని వర్షపాతం కారణంగా, తుఫానులు, మాంద్యం, వరదలు, కరువు మొదలైనవి సంభవిస్తున్నాయి.

7. ఈ పరిస్థితిలో సాగు రైతులకు కష్టమైన పనిగా మారింది.

8. పంటలు బాగా పండి నప్పటికీ, కోత సమయంలో ఊహించని వర్షాల కారణంగా గొప్ప నష్టం సంభవిస్తోంది. అందువలననే, భారత వ్యవసాయం వర్షాకాలంతో జూదంగా మారింది.

b) "మానవ చర్యలు కోలుకోలేని విధంగా ప్రకృతిని, మానవులను నాశనం చేస్తాయి" మీ స్వంత మాటలలో ఉదాహరణతో వివరించండి

జ. 1. పురుగుమందులలోని పదార్థాలు పర్యావరణానికి హాని చేస్తాయి

2. అవి జీవుల లోపల పేరుకుపోతాయి.

3. DDT లోని విషం జల ప్రవాహాల ద్వారా సరస్సులలో నివసించే చేపల శరీరంలో పేరుకుపోతుంది

4. విషం చాలా తక్కువ పరిమాణంలో ఉన్నప్పటికీ అది చేపలను చంపుతుంది.

5. ఒక పక్షి అనేక చేపలను తిన్నప్పుడు, అన్ని చేపల లోపల ఉండే రసాయన మోతాదు పక్షికి ప్రాణాంతకం కావడానికి సరిపోతుంది.

6. దోమలు వంటి కీటకాలు త్వరగా డిడిటి స్ప్రేలకు నిరోధకతను పెంచుతాయి.

7. మానవ చర్య ప్రకృతిని మరియు మానవుడిని ఎలా కోలుకోలేని విధంగా నాశనం చేస్తుందో దీనికి ఇదే స్పష్టమైన ఉదాహరణ

33. ఇచ్చిన భారతదేశం యొక్క అవు ట్‌లైన్ మ్యాప్‌లో ఈ క్రింది వాటిని గుర్తించండి.

ఎ) 1. ఈ నది అమర్‌కాంటక్ వద్ద ఉద్భవించింది

2. హిమాచల్ ప్రదేశ్ రాజధాని


3. బంగాళాఖాతంలో ఉన్న కేంద్ర పాలిత ప్రాంతం

4. దక్షిణ భారతదేశంలో ఎత్తైన శిఖరం

లేదా

బి) 1. ఆరావళి పర్వతాలు 2. జమ్మూ కాశ్మీర్ 3. మలబార్ తీరం 4. కర్కట రేఖ

Don't post in any other websites www.bestsocialteacher.com




www.bestsocialteacher.com

